ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 11-1-2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ లో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి భూబదలాయింపు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
2. కొండ పోచమ్మ జలాశయంలో హైదరాబాద్ కు చెందిన ఐదుగురు యవకులు గల్లంతయ్యారు.
3. కొత్తగూడెంలో విమానాశ్రయ భూమి పరిశీలనకు కేంద్ర అధికారుల బృందం ఈ నెల 20న పర్యటిస్తుంది.
4. సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు తరలి వెళ్లే వారి వాహనాలతో జాతీయ రహదారుల్లోని టోల్ ప్లాజాల వద్ద రద్దీ ఏర్పడింది. ఆర్టీసీ, రైల్వే శాఖ ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నాయి.

-------------------------------------------

**Osmania Hospital**

అత్యాధునిక సౌకర్యాలతో హైదరాబాద్ లో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి ఈ నెలాఖరులో శంకుస్థాపన చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి

ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గోషామహల్ ప్రాంతంలో ఆసుపత్రి నిర్మాణానికి స్థల లభ్యతను గురించి తెలుసుకున్నారు. వివిధ శాఖల ఆధీనంలో ఉన్న ఆ స్థలాన్ని వేగంగా బదిలీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త భవనానికి సంబంధించిన ఆకృతులను, చిత్రాలను అధికారులు ముఖ్యమంత్రికి చూపారు.

**MSL**

----------------------------------

**DROWNED**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని  కొండ పోచమ్మ సాగర్ లో నగరానికి చెందిన ఐదుగురు యువకులు ప్రమాదవశాత్తు మునిగిపోయారు. వారిలో ఇద్దరు సోదరులు కూడా ఉన్నారు. ఏడుగురు యువకులు జలాశయంలో ఈత కోసం దిగారని వారిలో ఐదుగురు గల్లంతైయ్యారని, ఇద్దరిని మాత్రం స్థానికులు రక్షించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.  అందరూ 17 నుంచి 20 ఏళ్ల లోపు వారే.

**PTC-SDPT**

-------------------------

**ADD DROWNED**

కొండ పోచమ్మ సాగర్ లో ఐదుగురు యువకులు గల్లంతైన ఘటన పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. వారిని వెలికి తీసేందుకు గజ ఈతగాళ్లను రంగంలోకి దించాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కవిత విచారం వ్యక్తం చేశారు.

**MSL**

----------------------------

**TRIBAL**

అటవి హక్కుల చట్టాలను పూర్తి స్థాయిలో అమలు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఐటీడీఎలకు తగిన బడ్జెట్ కేటాయించి పటిష్ట పరుస్తామని, తద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. నాగార్జున సాగర్ లో జరిగిన గిరిజన ప్రజాప్రతినిధుల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక అమలు వల్ల ఆదివాసీలు, గిరిజనుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని భట్టి విక్రమార్క చెప్పారు.

**MSL**

-------------------------------

**Airport-Central team**

కొత్తగూడెంలో విమానాశ్రయ నిర్మాణానికి స్థల పరిశీలనకు విమానాశ్రయ ప్రాధికార సంస్థకు చెందిన కేంద్ర బృందం ఈ నెల 20న ఆ ప్రాంతంలో పర్యటిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేంద్ర బృంద పర్యటన, డీపీఆర్ కోసం 38 లక్షల రూపాయలు మంజూరు చేసింది. కొత్త విమానాశ్రయంతో కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధికి ఊతం లభిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు.

**PTC/B KTGDM**

------------------------------------

**Bandi Sanjay**

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పారు. సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్రీయ వయోశ్రీ యోజన కింద దివ్యాంగులకు 69 లక్షలకు పైగా విలువ చేసే 600 పరికరాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దివ్యాంగులు ఇబ్బంది లేకుండా రోజు వారి పనులు చేసుకునేందుకు సహకారం అందించవలసిన అవసరం ఉందన్నారు.

**----------------సౌండ్ బైట్ బండి సంజయ్------------**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తదితరులు పాల్గొన్నారు.

**PTC/RS**

**------------------------------------**

**Sankranti**

సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు నగరం నుంచి తరలి వెళ్లే వాహనాలతో జాతీయ రహదారుల వద్ద భారీగా రద్దీ ఏర్పడింది. వాహనాలు చాలా దూరం వరకు క్యూలు కట్టాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాలకు ప్రజలు తరలి వెళ్తుండడంతో హైదరాబాద్ లో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. మహాత్మాగాంధీ, జూబ్లీ బస్ స్టేషన్ల నుంచి ఆర్టీసీ వందలాదిగా ప్రత్యేక బస్సులు నడుపుతున్నది.

**DESK**

**--------------------------------**

**SCR**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో అదనపు రద్దీని దృష్టిలో ఉంచుకుని 188 ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రధాన పౌర సంబంధాల అధికారి శ్రీధర్ చెప్పారు. ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ, విశాఖపట్నం – సికింద్రాబాద్ వందే భారత్ రైలు కు ఈ రోజు నుంచి అదనపు బోగీలను అనుసంధానం చేస్తున్నామని, అలాగే సాధారణ ప్రయాణీకుల కోసం పెద్ద సంఖ్యలో జన సాధారణ రైళ్ళను నడుపుతున్నట్లు వెల్లడించారు.

**(Sound Byte- Sridhar-2)**

**MSL**

-----------------------------------

**Veterinary Infrastructure**

భవిష్యత్ లో వచ్చే మహమ్మారుల సమస్యను ఎదుర్కొవడానికి పశుసంవర్ధక రంగంలో మౌలిక సదుపాయాలు పెంచవలసిన అవసరం ఉందని నీతి ఆయోగ్ ఆరోగ్య విషయాల సభ్యుడు డాక్టర్ వినోద్ కె. పాల్ చెప్పారు. హైదరాబాద్ లో పశుసంవర్ధక, పాడి, ఇండియన్ ఇమ్యూనోలాజికల్ లిమిటెడ్, జాతీయ పాడి అభివృద్ధి మండలి సహకారంతో ఏర్పాటు చేసిన మహమ్మారి సంసిద్ధత, ఔషధ ఆవిష్కరణ సదస్సును ఆయన ప్రారంభించారు.

**MSL**

----------------------------

**AGRICULTURE**

అంతరించి పోతున్న కొండరెడ్డి తెగను ఆదుకొని వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హామీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కట్టుకూరు, కూసుకుంట్ల గ్రామాల్లో ఐదు కోట్ల రూపాయలతో చేపట్టే పలు పనులకు ఆయన ఈ రోజు శంకుస్థాపన చేశారు. కొండరెడ్లకు చెందిన స్థలంలో ఆయన ఆయిల్ ఫామ్ మొక్క నాటి తోట వేయడం ప్రారంభించారు.

**-------------సౌండ్ బైట్----------**

**PTC-KTGDM**

-----------------------------

**REPUBLIC DAY**

రాష్ట్రానికి చెందిన 31 మందికి ఈ నెల 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు అహ్వానం అందింది. ప్రధానమంత్రి యశశ్వి పథకం విజయవంతం చేసిన 23 మంది, వస్త్రాలు, చేతి వృత్తుల రంగాల్లో ప్రతిభను ప్రదర్శించిన 8 మంది ఢిల్లీ కర్తవ్య ఫథ్ లో జరిగే గణతంత్ర దినోత్సవంలో అతిథులుగా పాల్గొంటారని రక్షణ శాఖ ప్రజా సంబంధాల అధికారి శివహరి నాయక్ తెలిపారు.

**------------ సౌండ్ బైట్-----------**

**MSL**

--------------------------------

**WEIGHTLIFTING**

సూర్యాపేట ప్రాంతం నుంచి వెయిట్ లిఫ్టర్లను అందించేందుకు అన్ని విధాల కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు పాలడుగు ఖ్యాతి తెలిపారు. కోదాడలో ఈ రోజు జరిగిన ఓపెన్ తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయిలో రాణించే క్రీడాకారులకు తగిన శిక్షణ ఇవ్వడం ద్వారా జిల్లా నుంచి జాతీయ స్థాయికి వెయిట్ లిఫ్టర్లను అందించవచ్చని తెలిపారు.

-------------------సౌండ్ బైట్ ఖ్యాతి------------

**PTC-SRPT**

---------------------------------------

**KITE FESTIVAL**

అంతర్జాతీయ పతంగుల ఉత్సవం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరుగుతుంది. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ రోజు హైదరాబాద్ లో ఈ విషయం వెల్లడించారు. వివిధ రాష్ట్రాలు పలు దేశాల నుంచి ఈ ఉత్సవంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

**MSL**

------------------------------------

**STATE OF THE ART-LAPTOPS**

కేంద్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెన్నైలో అత్యాధునిక ల్యాప్ టాప్ రూప కల్పన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా

మాట్లాడుతూ.... రాగల రోజుల్లో ఎలక్ట్రానిక్ విడి పరికరాల తయారీ రంగం అభివృద్ధికి గట్టి కృష్ సాగాలని అన్నారు. దీని వల్ల దేశ అభివృద్ధికి దోహదం కలగడమే కాకుండా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం నెరవేరుతుందన్నారు. అంతర్జాతీయ ఎలక్ట్రానికి తయారీ రంగంలో మన దేశ స్థానం పటిష్టమవుతుందని అశ్విని వైష్ణవ్ వివరించారు

**PN**

-----------------------------------

**Shashtri and Odde Obanna**

మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రీ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఆయనను స్మరించుకుని ఘనంగా నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరంలోనూ అనంతరం స్వతంత్ర భారతంలోనూ లాల్ బహదూర్ శాస్త్రీ చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనయాడారు. శాస్త్రీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

స్వాతంత్ర్య యోధుడు ఒడ్డే ఓబన్న జయింతిని పురస్కరించుకుని ఈ రోజు ఆయనకు శ్రద్దాంజలి సమర్పించారు, ఉయ్యాలవాడ నర్సింహ్ రెడ్డికి సన్నిహిత వీరుడైన ఓబన్న జయంత్యుత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**DESK**

--------------------------------

**VARDHANTHI**

గిరిజనుల అభ్యున్నతి కోసం విశేష సేవలందించిన హైమన్ డార్ఫ్, బెట్టి ఎలిజబెత్ దంపతుల వర్ధంతి సందర్భంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని జైనూర్ మండల ప్రజలు వారని స్మరించుకుని నివాళి అర్పించారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, గిరిజన సంక్షేమ అధికారి రమాదేవి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

**PTC-ASBD**

-------------------------------

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 11th JANUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**

**MSL:BSR** **PAGE NO. 01.**

**ARRESTS :**

The sleuths of the Dhoolpet prohibition and excise today arrested six persons who were involved in ganja peddling. The officials seized 21 kilograms of ganja worth over 5 lakh rupees. According to officials, the arrested persons Akash Singh, Durgesh Singh, Anand Singh, Shankar Singh, Hulsingh and Lokesh Kumar were regularly bringing the ganja from five persons who are natives of Odisha. A case was registered against the five suppliers as well. 05 MSL

**S C R :**

The South-Central Railway has been operating over 180 special trains to meet the extra rush on the eve of Sankrathi. SCR Chief PRO Shridhar informed our Correspondent said, bogies the number of bogies has been increased to some of the trains, like Vande Bharat between Visakhapatnam and Secunderabad. He further said the authorities have taken all measures to enhance passenger facilities on the occasion. **(Sound Byte- Sridhar-2)** **05** **MSL**

**VETERINARY INFRASTRUCTURE:**

Niti Ayog Member-health Dr Vinod K Paul has emphasised that the need to boost veterinary infrastructure to effectively address future pandemics. Inaugurating the “Conclave on Pandemic Preparedness & Vaccine Innovation” in Hyderabad, organised by the Department of Animal Husbandry and Dairying in

collaboration with Indian Immunologicals Limited and National Dairy Development Board (NDDB), he said this includes enhancing diagnostic facilities to ensure early detection and rapid response to emerging diseases. He also stressed the need for establishing advanced platforms for the development and production of next-generation animal vaccines, which are crucial for preventing the spillover of zoonotic diseases and safeguarding both animal and human health. Dr. Paul also said the preparedness for pandemics with 100 days timeline will be the right way to prepare and face future pandemics. 11 MSL

**BANDI SANJAY :**

Union Minister of state for Home Bandi Sanjay today said the government is committed for Divyang welfare. He distributed over 600 tools of worth over 69 lakh rupees to Divyangs under Rashtriya Vayoshree Yojana in Rajanna Sirciall collectorate. Speaking on the occasion, he stressed the need to assist divyangs ensuring comfortable passage of their daily chores. He asked the officials to prepare the list of Divyangs who needed the tools further. He asked officials and people to be supportive to Divyangs. He appreciated setting up Petrol pump by Divyangs in the district. **(Sound byte- Bandi Sanjay)** Govt whip Srinivas, District Collector Sandeep Kumar Jha among others also participated. 08 PTC Rajanna SircillaS

T & U: 29



**OSMANIA HOSPITAL :**

Chief Minister A Revanth Reddy today directed the officials to make all arrangements to lay foundation stone for the construction of new Osmania Hospital with state-of-the-art facilities by the end of this month. Reviewing the arrangements in Hyderabad, he inquired the officials about the availability land at Goshamahal and instructed to speed up transfer of the site which is under various departments. The authorities briefed the Chief Minister about the designs of the new hospital building and showed the sample maps. He directed officials to finalise the hospital designs keeping in mind the future needs mainly the development of road network, parking facility, mortuary and other infrastructure in the hospital premises. - 09 MSL

**SHASTRI AND ODDE OBANNA :**

People of Telangana paid rich tributes to former Prime Minister Lal Bahadur Shastri on his death anniversary and Freedom Fighter Odde Obanna on his birth anniversary today. Chief Minister Revanth Reddy paid tributes at the portrait of Lal Bahadur Shastri. Special programmes have been held across the state to remember his services to the freedom fight and also to the independent India on the occasion. The state Government has officially held birth celebrations of Obanna, a close aid to Uyyalavada Narasimha Reddy and waged a valour fight against the then British. Public representatives have paid rich tributes to Obanna at a programme held at Ravindra Bharati in Hyderabad. The speakers stressed on the importance of gaining political power by Backward Classes on the occasion. -
10 DESK

**AIRPORT-CENTRAL TEAM :**

A Central team from the Airports Authority of India will visit Kothagudem on 20th of this month to inspect the land required for the establishment of the proposed greenfield airport. The state government has recently sanctioned 38 lakh rupees for the expenses of the central team's visit and DPR. Agriculture Minister Tummala Nageswara Rao said in a statement that Kothagudem will get a major boost with the establishment of an airport. 05 PTC, B KGDM

**SANKRANTHI :**

The national Highway between Hyderabad and Vijayawada clogged at toll gates due to huge traffic as many people are travelling by road to reach their native villages for the Sankranti festival. Long queues of vehicles are waiting at toll plazas to get their turn. Bus and railway stations in Hyderabad are bustling with huge crowds, with many passengers heading to their native places mainly in Telugu states and also neighbouring states. The Telangana State Road Transport Corporation (TSRTC)is operating hundreds of special buses from Mahatma Gandhi Bus Station (MGBS), Jubilee Bus Station (JBS) and Dilsukhnagar to accommodate the additional rush for next three days.
08 DESK

T & U:61

**WEIGHTLIFTING :**

Telangana state Weightlifting Association Vicepresident Paladugu Khyati today said she will make all out efforts to make weightlifters from Suryapet. Speaking on the occasion of Open Telangana Weightlifting Championship in Kodad in Suryapet district today, proper training to the state champions will lead to emergence of national champions from the district. **(Sound byte- Khyati)**

05 PTC-SYPT

**DROWNED :**

Five youths including two brothers from Hyderabad tragically drowned after falling into the Konda Pochamma Sagar project reservoir in Markook mandal in Siddipet district. Locals have rescued two others. According to the eye witness., seven youths had gone swimming at the dam today and five of them accidentally drowned. Upon receiving the information, the police arrived at the scene and began an investigation. All of them are aged between 17-20 years and the deceased have been identified as Dhanush, Lohit, Dineshwar, Jatin, and Srinivas. Dhanush and Lohit were brothers. 07 PTC Siddipet

**ADD DROWNED :**

Chief Minister Revanth Reddy has expressed grief over drowning of youths in Konda Pochamma Sagar project reservoir in Markuk mandal in Siddipet district. He directed the district authorities to continue serach operation with swimmers. He asked them to immediately take up necessary relief measures. BRS leaders Harish Rao, Kavith expressed and shock and grief over the incident. They asked the government to prevent such incidents in the state in future and demanded it pay compensation to the bereaved families. 06

MSL

**VARDHANTHI:**

People of Jainur mandal in Komaram Bheem Asifabad district have paid tributes to Himan Darf and Betty Elizabeth on their death anniversary today. At an official programme, District Collector Venkatesh Dothre, District Tribal Welfare officer Rama Devi and others recalled their yeomen services to the welfare of the tribals on the occasion. 04 T:83 PTC-ASIFABAD



**STATE OF THE ART - LAPTOPS :**

Union IT, Electronics & Information and Broadcasting Minister Ashwini Vyshnaw today inaugurated Syrma SGS technologies State of the Art Laptop Assembly Line in Chennai. Speaking on the occasion, he said the country must work meticulously to ensure that the electronic component ecosystem is also developed in the coming days. He said this will not only drive a major growth story for India but also align with the vision of Atma Nirbhar Bharat. He said it will strengthen the country's position in the global electronics manufacturing landscape. The facility located in the Madras Export Processing Zone marked a pivotal shift in India's make in India journey extending its dominance from mobile phones to IT hardware manufacturing especially the Laptops. The new Assembly line will initially produce one lakh laptops annually with a scalable capacity of up to one million units within next one to two years.

11 P N

**AGRICULTURE:**

Agriculture Minister Thummala Nageswara Rao today assured upliftment of endangered Konda Reddy community and make all efforts for the development of their future generations. The Minister laid foundation stone to several development works worth five crore rupees at Kattukuru and Poosukunta in

Dammapeta mandal of Bhadradri Kothagudem district. By planting a Palm Oil Sappling, he inaugurated the first Palm-Oil plantation in the lands of the community. He also asked the officials to impart awareness to them about the suitable crops in their lands. He also advocated sanctioning of an ITDA for the marketing of their farm produce. (**SOUND BYTE)**

08 PTC-KTGDM

**REPUBLIC DAY**:

Twenty three individuals who contributed immensely to the Prime Minister Yeshesvi Scheme and Eight others who excelled in textiles and Handicrafts from Telangana have been invited to take part in the celebrations to be held at Karthavyapath in Delhi on the Republic Day later this month. Informing this Defence PRO Shiva Hari Naik stated …….. {**SOUND BYTE** } 04 MSL

T & U: 106



**KITE FESTIVAL:**

The prestigious International Kite and Sweets Festival will be held at Secunderabad Parade Grounds from Monday to 15th of this month. State Tourism Minister Jupalli Krishna Rao informed this to media in Hyderabad. Participants from various States and also from other countries will be taking part in the festival.

04 MSL

**TRIBAL**:

Deputy Chief Minister Mallu Bhatti Vikramarka said the State government is committed to fully implement Pisa and Forest rights Acts in the State to protect rights of Tribals. He assured that ITDAs will be rejuvenated with budgetary support and strengthening self employment opportunities. He was speaking at training camp of Tribal Public Representatives held at Nagarjuna Sagar. He said implementing the SC, ST sub plan will resolve all issues relating to Adiwasis and Tribals. He also said the Government is going to implement Indiramma Atmiya Bharosa scheme for landless labourers from 26th of this month and provide them

twelve thousand rupees in two instalments. Refuting all allegations of the opposition, the Deputy Chief Minister said Rythu Bharosa scheme also will be implemented for cultivating farmers. 10

T:120 MSL

-

## HEAD LINES

-

01. Chief Minister asked officials to speed up land transfer process to lay foundation stone for the new Osmania Hospital Building in Hyderabad.

02. Five youth from Hyderabad drowned in Konda Pochamma project.

03. Central team will visit Kothagudem to inspect land for Green Field Airport.

04. The Highway between Hyderabad and Vijayawada clogged at toll gates due to huge traffic as many people are travelling by road on the eve of Sankranti festival. Road and Rail authorities are operating additional services to facilitate passengers.

## O R D E R

OSMANIA HOSPITAL → DROWNED → ADD DROWNED →
TRIBAL → AIRPORT CENTRAL TEAM →BANDI SANJAY→
→ /////**BREAK**//// →
SANKRANTHI → S C R →VETERINARY INFRASTRUCTURE →
AGRICULTURE → REPUBLIC DAY→ WEIGHLIFTING →
KITE FESTIVAL LAPTOPS → SHASTRI & OBANNA
→
VARDHANTHI → → ARRESTS → AND OTHER ITEMS ( IF ANY)